క్లుప్తంగా

ఎంపీ మిథున్ రెడ్డితో సురుటుపల్లి ఆలయ చైర్మన్ భేటీ



ఎంపీ మిథున్‌రెడ్డికి ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి

నాగలాపురం: రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం తిరుపతిలోని ఎంపీ స్వగృహంలో ఆయన, కమిటీ సభ్యులు ఎస్.ఎం.సురేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్ దండపాణి, ప్రధాన అర్చకులు కార్తికేయన్ తదితరులు ఆలయ అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఆలయంలో అదనపు వసతి గృహాలు, రథం, షెడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డి, కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు కార్తికేయన్ వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

భక్తిభావంతో మెలగాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంగల్‌రెడ్డి

ఏర్పేడు: ప్రజలు భక్తిభావంతో మెలగాలని సమరసత ఫౌండేషన్ ధర్మప్రచారక్ జోనల్ ఇన్‌చార్జ్ వెంగల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పేడు బీసీ హాస్టల్‌లో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 28న పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లో పౌర్ణమి హారతి కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే ఈ నెల 10, 25న ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తనలు, భజనలు చేసి భక్తిభావం చాటాలన్నారు. టీటీడీ(శ్రీవాణి ట్రస్ట్) ఆధ్వర్యంలో జిల్లాలో 25 ఆలయాలు నిర్మించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వార్డన్ వెంకటేశ్వర్లు, దామోదరరెడ్డి, నాగరాజు, కాటయ్య, మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి శిక్షణ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే..? అనే అంశంపై మండల స్థాయిలో ప్రజలకు శిక్షణ ఇవ్వనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు అరణి విద్యానాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్లు హాజరు కావాలని కోరారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నాగలాపురం: తమిళనాడు రాష్ట్రంలో ఆదివారం జరిగిన జాతీయ, అంతర్జాతీయ చాంపియన్ షిప్ కరాటే పోటీల్లో నాగలాపురం విద్యార్థులు ప్రతిభ చూపారు. చెన్నైలోని కవరపేట్టైలో టీజేఎస్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ కరాటే చాంపియన్ పోటీల్లో నాగలాపురం విద్యార్థులు సత్తా చాటి బహుమతులు అందుకున్నారు. నాగలాపురం కరాటే కోచ్ ఎస్.ఏలుమలై విద్యార్థులను అభినందించారు.

దేవేంద్ర మృతి బాధాకరం



దేవేంద్ర కుమార్ కుటుంబసభ్యులును పరామర్శిస్తున్న అంజూరు శ్రీనివాసులు

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలోని కనపర్తి గ్రామం ఉప సర్పంచ్ కె.దేవేంద్ర కుమార్ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం అని శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. దేవేంద్ర కుమార్ శనివారం రాత్రి ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యులను ఆదివారం అంజూరు శ్రీనివాసులు పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో కె.హరినాథ్ నాయుడు, గిరి ప్రసాద్ గౌడ్, అంజూరు కృష్ణ, రఘురామయ్య, మాధవయ్య, వీరస్వామి, నరసింహులు, ధన, బాలా గౌడ్, రాజా, వెంకటేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

సీఐ హనుమంతప్పకు సన్మానం



హనుమంతప్పను సన్మానిస్తున్న సీఐ, సిబ్బంది

నాగలాపురం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా పని చేస్తున్న హనుమంతప్ప సీఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆదివారం పోలీసు స్టేషన్‌లో ఆయనను ఘనంగా సన్మానించా. ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యవేడు సీఐ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతప్ప ప్రజలతో, ఇటు అధికారులతో మంచిగా నడుచుకుంటారని తెలిపారు. అనంతరం హనుమంతప్ప మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ టి.ఓబయ్య, సత్యవేడు ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సిబ్బంది, సర్పంచ్ చిన్నదొరై, జెడ్పీటీసీ మహేష్ రెడ్డి, ఎంపీపీ సింధూశ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

వాడవాడలా స్వచ్ఛతా హి సేవ







శ్రీకాళహస్తి: మొక్కలకు నీరు పోస్తున్న ఎంఈఓ బాలయ్య, విద్యార్థులు, పరిసరాలను శుభ్రం చేస్తున్న కమిషనర్ రమేష్‌బాబు, కోర్టు ఆవరణలో శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా ఆదివారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని పలువురు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీకాళహస్తి పురపాకలసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కాసా గార్డెన్ ఈటీసీ కేంద్రం నుంచి ఆర్చ్ వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించడం, చెత్తా చెదారాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆర్యోగంగా ఉంటామన్నారు. ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పురపాలకసంఘ అధికారులు లలిత, సాయిసింధు, శ్రీనివాసులు, బాలకృష్ణ, రవికాంత్, కార్మికులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు బేబీరాణి, కృష్ణప్రియ, న్యాయవాదులు రాజేశ్వరరావు, మల్లికార్జునయ్య, అరుణ్, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో గోపురం వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. కార్యక్రమంలో కోలా ఆనంద్, చంద్రప్ప, గరికపాటి రమేష్‌బాబు పాల్గొన్నారు. ఇక స్కౌట్ విద్యార్థులు కూడా పరిసరాలను శుభ్రం చేశారు. ఎంఈఓ బాలయ్య, స్కౌట్ లీడర్లు, మాస్టర్లు పాల్గొన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేశారు. ఏర్పేడులో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, ఏర్పేడు పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ శ్రీహరి, అంజిమేడు, చిందేపల్లి, పాపానాయుడుపేట, మేర్లపాక, జంగాలపల్లి, పాతవీరాపురం, మాధవమాల గ్రామాల్లో ఆయా పంచాయతీ సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, పెంచలయ్య, లలిత, గంగాధరం, నారాయణ, మంజుల, బల్కిస్‌బేగం ఆధ్వర్యంలో రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధుల్లో చెత్తచెదారాలను తొలగించారు. పురవీధుల్లో ర్యాలీ చేశారు. పరిసరాల శుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

స్వచ్ఛతా హి సేవలో భాగస్వాములు కావాలి

సత్యవేడు: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హి సేవలో అందరూ భాగస్వాములు కావాలని ఈఓపీఆర్డీ మునిరవికుమార్ పిలుపునిచ్చారు. సత్యవేడు మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలపై సర్పంచ్ పీ.మంజుల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతపై ప్రచార కార్యక్రమాల ప్రణాళికను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరీష్, సునిల్, వైఎస్సార్ సీపీ నాయకులు రమేష్, మునికృష్ణయ్య పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

బుచ్చినాయుడుకండ్రిగ: మన ఇంటితోపాటుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి తెలిపారు. బుచ్చినాయుడుకండ్రిగలో స్వచ్ఛత హి సేవా కార్యక్ర మంలో ఆమెతోపాటు సర్పంచ్ వెంకటమ్మ, ఉపసర్పంచ్ మునిరాజా, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ పాల్గొన్నారు. వలంటీర్లతో కలిసి చీపురులు చేతబట్టి ప్రధాన వీధులను శుభ్రం చేశారు.అదేవిధంగా పల్లమాల గ్రామంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ వద్ద జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జొన్నలగోపాల్‌రెడ్డి, ఎంఈఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం జరిగింది.

అందరి సహకారంతో స్వచ్ఛ గ్రామాలు

నారాయణవనం: మహాత్మాగాంధీ కన్న కలలను సాకారం చేస్తూ అందరి సహకారంతో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తే స్వచ్ఛ గ్రామాలను సాధించవచ్చని పలువురు తెలిపారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు, బడి పిల్లలు ప్రజల్లో చైతన్యం నింపడానికి నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. పిల్లలు పాఠశాలల ఆవరణలో శ్రమదానంతో మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. మండల కేంద్రమైన నారాయణవనంలో పారిశుద్ధ్య కార్మికులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ర్యాలీని నిర్వహించారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలను శుభ్రం చేసుకున్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: పరిసరాల శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కారూరు సర్పంచ్ నారాయణమ్మ తెలిపారు. ఆదివారం మండలంలోని కారూరు ప్రాథమికోన్నత పాఠశాల పరిసరాల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి ప్రకాష్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ మురళి, పాల్గొన్నారు.

నాగలాపురంలో ..

నాగలాపురం: మేజర్ పంచాయతీ నాగలాపురం సర్పంచ్ చిన్నదొరై ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తూ బజారు వీధిలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. వైస్ సర్పచ్ సునీత, మార్కెట్ సభ్యులు కులశేఖర్ రెడ్డి, గృహసారథులు, కార్మికులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: పరిసరాల పరిశుభ్రతతో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఎస్‌ఐ నాగార్జునరెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ ఈఓ బసిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, స్థానికులతో కలసి వరదయ్యపాళెం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతిఒక్కరూ అవగాహనతో ఉండాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి సహకరించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



పిచ్చాటూరు: కారూరులో..



గోపురం వద్ద పిచ్చిమొక్కలను తొలగిస్తున్న బీజేపీ నేతలు



ఏర్పేడులో ర్యాలీ చేస్తున్న ఏర్పేడు సీఐ శ్రీహరి



అంజిమేడులో చెత్తను తొలగిస్తున్న సర్పంచ్ మోహన్‌రెడ్డి



పాపానాయుడుపేటలో..



బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల గ్రామంలో వైఎస్ఆర్ క్లినిక్ వద్ద శుభ్రం చేస్తున్న నేతలు, అధికారులు



నారాయణవనంలో కార్మికుల ర్యాలీ

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సంక్షేమం, అభివృద్ధి సీఎం జగనన్నకు రెండు కళ్లు
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా జనరంజక పాలన సాగిస్తున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన రేణిగుంట పట్టణం గౌరినగర్, బుగ్గవీధిలో పర్యటించి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. మహిళలు కర్పూర హారతులు పట్టారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నవరత్నాల పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని చెప్పారు. సమస్య వచ్చినప్పుడు అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందిస్తానన్నారు.

ప్రజల మధ్యనే ఉంటున్నా..

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గతంలో 30 ఏళ్ల పనిచేసిన బొజ్జల కుటుంబం ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రజల కష్టాలు చెప్పుకునేందుకు ఆయన ఇంటికి వెళ్లే పరిస్థితి లేదని, ఆనాడు ఎవరో ఒక బడా నాయకుణ్ణి వెంట పెట్టుకుని వెళ్తే కానీ పనులయ్యేవి అని గుర్తు చేశారు. అయితే తాను ఎమ్మెల్యే అయ్యాక నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తున్నానన్నారు. ముస్లింలకు మేమ మామ సాంగ్యం అందిస్తున్నానని, నియోజకవర్గంలో పేద ఇంట్లో ఎవరు చనిపోయినా తనవంతు సాయంగా రూ.10 వేలు అందిస్తున్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. సీఎం జగనన్న నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలే మార్చేశారని, నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. నవరత్నాల పథకాలకు ఎవరైనా అర్హులై ఉండి సాంకేతిక కారణాల చేత పథకాల లబ్ధి అందకుంటే వారి ఫిర్యాదులను ప్రత్యేకంగా స్వీకరించి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, మండల సీనియర్ నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ నగేశం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఉపసర్పంచ్ ఇర్ఫాన్, ఎంపీటీసీలు జువ్వల ధనుంజయరెడ్డి, వెంకటసుబ్బమ్మ, సుందరమూర్తి, రసూల్, ఖదీర్, రఫీవుల్లా, రిజ్వాన్, సరస్వతమ్మ, ఇరానీ ఖాదర్, షబ్బీర్ అహ్మద్, నాయకులు నాగరాజు, మల్లిరెడ్డి, ఎంజీ రాజేష్, జాన్‌బాబు, శీన ఆచారి, శ్రావణి, కృష్ణమూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట బుగ్గవీధిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ముక్కంటి సేవలో ప్రముఖులు



ధ్వజస్తంభం వద్ద రాష్ట్ర సమాచార కమిషనర్ జనార్దన్ రావు



ఆలయ ధ్వజస్తంభం వద్ద న్యాయమూర్తి జస్టిస్ భవాని సుబ్బరాయన్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భవానీ సుబ్బరాయన్, రాష్ట్ర ఇన్‌ఫర్మేషన్ కమిషనర్ కట్టా జనార్ధన్‌రావు దర్శించుకున్న వారిలో ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి లింగం వద్ద ఆలయ వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



వృద్ధులను సన్మానిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాకలసంఘ కార్యాలయంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. గత 16 ఏళ్లుగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న 80 ఏళ్ల పైబడిన శంకరయ్యశెట్టి, పద్మమ్మ, శేషమ్మ, గౌస్ సాహెబ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









